క్లుప్తంగా

ఉత్సవాల్లో ఎమ్మెల్యే పల్లా



ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలో సోమవారం జరిగిన హజ్రత్ దావుద్‌షా 139వ ఉత్సవాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దావుద్‌షా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలుచేసి చాదర్‌ను సమర్పించారు. కార్యక్రమంలో బీఆ ర్‌ఎస్ నేత సంతోష్‌కుమార్, మాజీ వైస్ ఎంపీ పీ సుమలత, మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ షకీల్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇంతియాజ్, నాయకులు ఎండీ సిద్దిఖీ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ చేయొద్దు

వర్గల్(గజ్వేల్): ఋగోపాలస్వామి ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా రిజిస్ట్రే షన్లు ఆపాలని కోరుతూ గ్రామస్తులు మంగ ళవారం తహసబుల్దార్ బాల్‌రాజుకు విన తిపత్రం అందజేశారు. కొన్నేళ్లుగా భూములు సాగుచేసుకుంటున్న రైతులు ఆ భూమిని విక్ర యిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయా సర్వేనెంబర్ల భూములు విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

గోపాల మిత్రసేవలు



చికిత్స చేస్తున్న పశువైద్యులు

కొమురవెల్లి(సిద్దిపేట): గ్రామాలలో అందిస్తు న్న గోపాల మిత్రసేవలు వినియోగించుకోవా లని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ జైపాల్‌రెడ్డి రైతులను కోరారు. మంగళవారం తపాస్‌పల్లిలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. 60 పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఎదకురాని, చూడి నిలవని పశువులకు చికిత్స చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు నితిన్, జేవీఓ పాషా, గోపాల మిత్రలు కె.వెంకట్ రెడ్డి, సాయిలు, రాములు, కనకమురళి తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద తోపులాట

జగదేవ్‌పూర్(గజ్వేల్): కొండపోచమ్మ ఆల యం వద్ద మంగళవారం భక్తుల రద్దీ పెరగడం తో స్వల్ప తోపులాట జరిగింది. మధ్యాహ్నం సమయంలో భక్తులంతా బోనాలతో ఆలయం వద్దకు చేరుకున్నారు. దీంతో భక్తుల సంఖ్య ఒక్కసారిగా పెరగడంతో కొంతమంది భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఈ సమయంలోనే జోగు శ్యామల రావడంతో అక్కడి మరింత రద్దీ పెరి గింది. జోగు శ్యామల బోనంతో మధ్యలో అడ్డం పెట్టిన కర్రలను తీసేసి ఆలయంలోకి వెళ్లారు. దీంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు.

విద్యార్థులకు అండగా ఉంటాం



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న క్లబ్ ప్రతినిధులు

దౌల్తాబాద్(దుబ్బాక): ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎల్లప్పుడూ అండ గా ఉంటామని మండల లయన్స్ క్లబ్ అధ్య క్షుడు మల్లేషం గౌడ్ భరోసా ఇచ్చారు. గజ్వేల్ స్నేహ క్లబ్ ప్రతినిధులతో కలిసి స్థానిక ప్రభు త్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యా ర్థులకు క్రీడా సామగ్రి, కెరీర్ గైడెన్స్ పుస్తకాలు, క్యాలెండర్లను అందజేశారు. ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ క్లబ్ సేవలను అభినందించారు.

బిల్లులు విడుదల చేయండి

బెజ్జంకి(సిద్దిపేట): సర్పంచ్‌లకు బకాయి పడ్డ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కేం ద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. స్థానిక సహకార సంఘం షాపింగ్ కాంప్లెక్స్, ఏసీ ఫంక్షన్ హాల్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సంర్భంగా ఆయ న మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ దీపాలు, సిమెంట్ రోడ్లు తదితర పనులను సర్పంచ్‌లు చేపట్టినట్లు చెప్పారు. రూ.13 వందల కోట్ల బిల్లులు రాక 12,769 మంది మాజీ సర్పం చ్‌లు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలి: సీఐటీయూ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పదేళ్ల నుంచి విద్యుత్ శాఖలో చాలీచాలని వేతనాలతో విధులు నిర్వ హిస్తున్న ఆర్టిజన్ కార్మికుల విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. జిల్లా విద్యుత్ భవన్ ఎదుట ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మంగ ళవారం ఆయన మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల సేవలు వెల కట్టలేనివన్నారు. వారి న్యాయమైన కోరికను ప్రభుత్వం నెరవేర్చాలని, లేని పక్షంలో హైద రాబాద్‌లో నిరసన కార్యక్రమం నిర్వహిస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో భైరయ్య, సందీప్, కృష్ణ, విష్ణు, భూపతి రాజ్, రవికు మార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులం..

భవితకు సోపానం

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం
- జిల్లాలో 6 పాఠశాలలు, 440 సీట్లు
- ఫిబ్రవరి 28 వరకు అవకాశం

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందివాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మైనార్టీ గురుకులాలను ప్రారంభించింది. ఉచిత విద్యతోపాటు వసతిని కల్పించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నాయి. మైనార్టీ విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసించేందుకు మైనార్టీ గురుకులాలు వరంగా మారాయి. నిష్ణాతులైనా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యాబోధన సాగుతోంది.



ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

దుబ్బాకటౌన్: మైనార్టీ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాయి. 2025–26 విద్య సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు ప్రకటించారు.

ఖాళీలు ఇలా..

సిద్దిపేట జిల్లాలో ఆరు మైనార్టీ గురుకుల పాఠశాల లున్నాయి. దుబ్బాకలో బాలురు, అలాగే సిద్దిపేట, గజ్వేల్‌లో బాలురు, బాలికలు; హుస్నాబాద్‌లో బాలికల కోసం పాఠశాలలున్నాయి. జిల్లాలోని ఐదు పాఠశాలల్లో 5వ తరగతిలో 80 సీట్లు ఉండగా దుబ్బాకలో 40 సీట్లు ఉన్నాయి. ఆరు పాఠశాలలో కలిపి మొత్తం 440 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి మొత్తం 480 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మిగతా తరగతుల్లో ఖాళీలను అనుసరించి ప్రవేశం కల్పిస్తారు. ఈ విద్యాలయల్లో 5వ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తారు. విశాలమైన తరగతి గదులున్నాయి. విద్యార్థులకు క్రీడలు, యోగా సనాల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. పదో తరగతి తర్వాత ఎంచుకోవాల్సిన కోర్సులపై ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తారు.

ముస్లింలకు 51 సీట్లు

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి http://tmreirteanfana.gov.in వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలి. ఒక్కో పాఠశాలలో ముస్లింలకు 51, క్రిస్టియన్లకు 5, జైనులు, పార్శీలు, సిక్కులు, బౌద్ధులకు ఒకొక్కటి చొప్పున మొత్తం 60 సీట్లు, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3, బీసీలకు 10, ఓసీలకు రెండు చొప్పున మొత్తం 20 సీట్లు కేటాయించారు. ఫిబ్రవరి 28లోగా ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు. దరఖాస్తులకు ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు అవసరం.

సద్వినియోగం చేసుకోవాలి



ప్రతి విద్యార్థి చదువుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మైనార్టీ గురుకులాలను ప్రారంభించింది. నాణ్యమైన భోజనం అందించడంతోపాటు అర్హతగల అధ్యాపకులతో విద్యనందిస్తున్నాం. పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– సుధారాణి,
రీజినల్ లెవల్ జిల్లా కో–ఆర్డినేటర్

సైబర్ నేరాలపై అప్రమత్తం

- మల్టీ లెవల్ మార్కెటింగ్ ద్వారా వల
- ఏసీపీ శ్రీనివాస్

సిద్దిపేటకమాన్: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సిద్దిపేట సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గజ్వేల్, జగదేవ్‌పూర్, చేర్యాల, మద్దూరు, సిద్దిపేట పట్టణ పరిధిలో మల్టీ లెవల్ మార్కెటింగ్ ద్వారా ఎక్కువ మొత్తంలో లాభాలు పొందవచ్చనే అసత్య ప్రచారం జరుగు తోందన్నారు. క్రిప్టో కరెన్సీ, అగ్రో గార్మెంట్స్,



హెర్బల్ హెల్త్, గృహ పరికరాల వంటి వాటిపైన పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ లాభాలు వస్తాయని సైబర్ నేరగాళ్లు ప్రజలను ఆకర్షిస్తున్నారని, వారిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ యాప్‌లు, సోషల్ మీడియాలో వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, మల్టీ లెవల్ మార్కెటింగ్ వాట్సప్ గ్రూప్‌లలో ఎవ్వరూ చేరవద్దని సూచిం చారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

ఏసీపీ సుమన్

సిద్దిపేటజోన్/గజ్వేల్‌రూరల్/హుస్నాబాద్: రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీసు అధి కారులు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు కొన సాగుతున్నాయి. మంగళవారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో ఏసీపీ సుమన్ కుమార్ వాహన దారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు దోహదపడాల న్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐలు ఉమేశ్, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు. గజ్వేల్‌రూరల్ మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో సీఐ సైదా మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే



సిద్దిపేటజోన్: అవగాహన కార్యక్రమంలో ఏసీపీ

హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో ఎస్ఐ తోట మహేశ్ అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రైవర్లు వాహ నదారులను గమనిస్తూ బస్సులు నడపాలని సూచించారు. డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు యాక్సి డెంట్ ఫ్రీ డ్రైవర్లను సన్మానించారు. ఉత్తమ కండక్టర్లు, డ్రైవర్లకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.

'ప్రతి హామీని నెరవేస్తున్నాం'

మద్దూరు(హుస్నాబాద్): కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్కూరి కమాలకర్ యాదవ్ అన్నారు. జాలపల్లిలో ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సభలను అడ్డుకోవాలని ఎమ్మెల్యే తమ కార్యకర్త లకు ఆదేశించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు సాగర్‌గౌడ్, వెంకటేశ్‌యాదవ్, చక్రపాణి, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎవరూ ఆందోళన చెందొద్దు
- ఎమ్మెల్యే కవ్వంపల్లి

బెజ్జంకి(సిద్దిపేట): అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని మాన కొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మండలంలోని లక్ష్మీపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకాలకోసం లబ్ధిదారుల ఎంపికకు మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. కొందరు రైతులు రైతుబంధు రూ.12 వేలకు తగ్గించడంపై ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్లనే తగ్గించామని ఎమ్మెల్యే చెప్పారు. మేనిఫెస్టో అమలులో విఫలమై బీఆర్ఎ స్‌ను విమర్శిస్తున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి తదితరులు మండిపడ్డారు. దీంతో పోలీసులు వారిని సముదాయించడంతో ఎమ్మె ల్యేకు వినతిపత్రం అందజేసి వెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరూ ఆందోళన చెంద వద్దని రానివారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపీడీఓ అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, రత్నాకర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



లక్ష్మీపూర్ గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు

నంగునూరు(సిద్దిపేట): రేషన్‌కార్డులు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి వారికీ కార్డులు అంద జేస్తామని డీపీఓ, మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి అన్నారు. నంగునూరులో నిర్వహించిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. అనంతరం మాట్లాడు తూ ఇందిరమ్మ ఇళ్ల కోసం 3,577, కొత్త రేషన్ కార్డుల కోసం 996, పాత రేషన్‌కార్డులో చేర్పుల కోసం 2,078 దరఖాస్తులు వచ్చాయన్నారు.

దరఖాస్తు చేసుకోండి

హుస్నాబాద్‌రూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకా లు అందుతాయని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీనగర్‌లో జరిగిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. జాబి తాల్లో పేర్లు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తారని చెప్పారు. తహసీ ల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ రమేశ్, ఎంఏఓ నాగరాజు, మార్కెట్ వైస్ చైర్మన్ చందు తదితరులు పాల్గొన్నారు.

కొత్త దరఖాస్తులకు అవకాశం

దుబ్బాకటౌన్: దుబ్బాక 1వ వార్డు, చెల్లాపూర్ 3,4, దుంపలపల్లిలో 5వ వార్డులో గ్రామసభలు నిర్వ హించారు. మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్ మాట్లాడుతూ ఈ సభలద్వారా కొత్త దరఖాస్తు దారులకు అవకాశం ఉందని, సద్వినియోగం చేసు కోవాలన్నారు. వైస్ చైర్‌పర్సన్ సుగుణ, కౌన్సిలర్లు శ్రీనివాస్, దేవలక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సభలను సద్వినియోగం చేసుకోవాలి

దౌల్తాబాద్(దుబ్బాక): గ్రామసభలను ప్రజలం దరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో చంద్ర శేఖర్‌రావు సూచించారు. కోనాపూర్‌లో నిర్వ హించిన సభలో ప్రజలు తమకు సహకరించాల న్నారు. ముత్యంపేట, ఎండీ షాపూర్, లింగరాజ్‌ప ల్లిలో జరిగిన సభల్లో ఎంపీడీఓ వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి తప్పు లేకుండా పరిశీలిస్తున్నామన్నారు. ఇరిగేషన్ ఏఈ సుమన్, ఏఈఓ సంతోష్ పాల్గొన్నారు.

సజావుగా గ్రామసభలు

ములుగు(గజ్వేల్): తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, ఎంపీడీఓ పీవీఎస్ ఆర్కే శర్మ, ఏఓ ప్రగతి, ఎంపీఓ నర్సింహారావు ఆధ్వర్యంలో ములుగు, నాగిరెడ్డిపల్లి, చిన్నతిమ్మాపూర్, జప్తిసింగాయి పల్లి, శ్రీరాంపూర్, నర్సాపూర్, బండమైలారం, బండతిమ్మాపూర్ గ్రామాలలో సభలు నిర్వహించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని అదనపు కలె క్టర్ అబ్దుల్ హమీద్ చెప్పారు. మండలంలోని రాయవరం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమిలేని ఉపాధి కూలీలకు ఆత్మీయ భరోసా, రైతు భరోసా, భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు అంద జేస్తారన్నారు. అలాగే తిమ్మాపూర్, పీర్లపల్లి, ధర్మారం, పలుగుగడ్డ, మందాపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. తిమ్మాపూర్ గ్రామ సభను ఏసీపీ పురుషోత్తంరెడ్డి పర్యవేక్షించారు.



రాయవరం గ్రామసభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

తహసీల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీఓ యాదగిరి, ఏఓ వసంతరావు, ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రసాభాసగా గ్రామ, వార్డు సభలు

- అధికారులను నిలదీసిన గ్రామస్తులు, నేతలు
- కొన్ని చోట్ల వాగ్వాదాలు
- సముదాయించిన పోలీసులు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకాలకు లబ్ధిదారులకు గుర్తించేందుకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభలు, వార్డు సభలు రసాభాసగా సాగాయి. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఎందుకు రాలేదని ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు అధికారులను నిలదీశారు. కొన్నిచోట్ల తీవ్రమైన వాదనలు చోటు చేసుకున్నాయి. పోలీలు కల్పించుకొని సముదాయించారు.

నంగునూరు(సిద్దిపేట): మండలంలో నిర్వహించిన గ్రామసభలు రసాభాసగా మారాయి. ప్రజలు అధి కారులను నిలదీయడంతో పలు గ్రామాల్లో పోలీ సులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. నంగు నూరు, పాలమాకుల, గట్లమల్యాల, సంతోష్‌నగర్, ముండ్రాయి కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో అర్హుల జాబితా ప్రకటించారు. చాలా మంది పేర్లు లేకపోవడంతో ఆగ్రహించిన గ్రామ స్తులు అధికారులను నిలదీశారు. దీంతో రాజగోపా ల్‌పేట ఎస్ఐ, ఏఎస్ఐ తమ సిబ్బందితో అక్కడికి చేరి సభను అడ్డుకోవద్దని గ్రామస్తులకు విజప్తి చేశారు. అనంతరం ప్రత్యేక అధికారులు మాట్లా డుతూ జాబితాలో పేర్లులేని వారు మరోమారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వందల పేర్లు తొలగించారు

సిద్దిపేటజోన్: తొమ్మిదోవార్డు సభలో మున్సిపల్ చైర్మన్ మంజుల, కమిషనర్ ఆశ్రిత్ కుమార్ పాల్గొ న్నారు. ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో వందల పేర్లు తొలగించారని, వారిని ఎందుకు అనర్హులుగా గుర్తించారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, స్థానికులు జిల్లా హౌసింగ్ శాఖ పీడీ దామోద ర్‌ను అడిగారు. దీంతో ఆయన మాట్లాడుతూ తొలగించిన వారికి త్వరలోనే వివరాలు తెలిపేలా చూస్తామన్నారు.

పరువు నష్టం దావా వేస్తా..

తాను రేషన్‌కార్డు కోసం ఎలాంటి దరఖాస్తు చేయ లేదని, అధికారులు విడుదల చేసిన అర్హుల జాబి తాలో తనపేరు ఉందని దీనిపై పరువునష్టం దావా వేస్తానని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రావు చెప్పారు. మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లక్షల్లో ఆదాయపన్ను కడుతున్న తనపేరు జాబి తాలో ఉండడం ఏమిటని, అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

గజ్వేల్‌లో వాగ్వాదం..

గజ్వేల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని మూడో వార్డులో నిర్వహించిన సభలోవాగ్వా దం చోటుచేసుకుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీల ను అమలు చేయడంలేదని బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త మర్కంటి కనకయ్య తదితరులు అధికారులను నిలదీశారు. పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దారు.

ఎంపీడీఓతో..

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరు, దూల్మిట్టతో పాటు కొండాపూర్, జాలపల్లిలో జరిగిన గ్రామ సభలో రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లకోసం ప్రజలు అధికారులను నిలదిశారు. గొడవచేస్తే సభ నిర్వ హించలేమని ఎంపీడీఓ రామ్మోహన్ అనడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఐ షేక్ మహ బూబ్ వారిని సముదాయించారు. పథకాల కోసం ఆంక్షలు పెట్టడంపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి, సీపీఎం జిల్లా నేత ఆలేటి యాదగిరి గ్రామసభలో మండి పడ్డారు. మండల ప్రత్యేక అధికారి రాధిక, తహసీ ల్దార్‌లు మధుసూదన్, రహీం, ఎంపీఓ వీరరాజు, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులందరికీ ఎందుకు రాలేదు?

సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని రావురూకుల, వెంకటాపూర్, చింతమడక, పుల్లూరు గ్రామలతో పాటుగా నారాయణరావుపేట మండలంలోని ఇబ్రహీంపూర్, మల్యాల, మాటిండ్ల, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రజాపాల నలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఎందుకు రాలేదని ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిం చారు. ఎంపీడీఓలు మురళీధర్ శర్మ, రాములు, ఎంపీఓలు పాల్గొన్నారు.



నంగునూరు(సిద్దిపేట): పోలీసులతో వాగ్వాదం చేస్తున్న పాలమాకుల గ్రామస్తులు

తప్పుడు జాబితా ఎంపికపై ఆగ్రహం

కోహెడ(హుస్నాబాద్): పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభ గందరగోళంగా మారింది. సర్వే జాబితా ప్రకటించడంతో పలువు రు గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తహసీల్దార్ గ్రామస్తుల నుంచి కొత్తగా దరఖాస్తులు స్వీకరించారు. బీజేపీ నాయకు లు వెంకటేశం, శ్రీనివాస్, సాగర్, సతీశ్, సుమన్ నిజమైన అర్హుల జాబితా ప్రకటించే వరకు మంజూ రు పత్రాలు అందించవద్దని డిమాండ్ చేశారు.

రామవరం, చౌటపల్లి గ్రామసభల్లో..

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలం రామవరం, చౌటపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామసభలు రసాభాసకు దారితీ శాయి. అనర్హులకు ఇళ్లు కేటాయించారని, ఆత్మీయ భరోసా పథకంలో అనర్హుల పేర్లు చదవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానిక మహిళలు, బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ సభ్యులు లింగాల శ్రీనివాస్ తదితరులు ఆందోళన చేపట్టారు. దీంతో గంటలపాటు గ్రామ సభ ప్రాంగణంతా ఆందోళన వాతావరణం నెలకొంది. అందరికీ న్యాయం జరిగేలా చేస్తామని, జాబితాలో పేర్లు రాని వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.



గజ్వేల్: అధికారులతో వాగ్వాదం చేస్తున్న నాయకులు



మద్దూరు(హుస్నాబాద్): ఎంపీడీఓతో ప్రజల వాదన



కోహెడ(హుస్నాబాద్): కోహెడలో పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న గ్రామస్తులు

సంక్షిప్త వార్తలు

◆ ఉత్తీర్ణతో ముందంజ

కొండపాక(గజ్వేల్): ఉత్తీర్ణతలో మండలాన్ని ముం దంజలో ఉండేలా కృషిచేయాలని ఎంఈఓ సత్తయ్య కోరారు. మండల కాంప్లెక్స్ సమావేశాన్ని కుకునూ రుపల్లి హైస్కూల్లో మంగళవారం నిర్వహించారు. ఉత్తీర్ణత శాతం పెంచేలా చూసుకోవాలన్నారు. ఆం గ్లంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించిన రవీందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్పీలు శ్రీనివా స్‌రెడ్డి, శ్రీనివాస్, సీఆర్పీ సంతోష్ పాల్గొన్నారు.

◆ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

సిద్దిపేటజోన్: మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమ స్యల పరిష్కారం, డిసెంబర్ వేతనాలను చెల్లిం చాలని మంగళవారం తెల్లవారుజామున మున్సి పల్ కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికులు మెరుపు సమ్మె చేపట్టారు. డిసెంబర్ వేతనం చెల్లిం చకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని యూనియన్ నాయకులు రవికుమార్ ఆరోపిం చారు. సమ్మె విషయాన్ని శానిటరీ ఇన్‌స్పెక్టర్ మాధవి, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌కు వివరించగా రెండు రోజుల్లో చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. రాజయ్య, యాదగిరి, కవిత, వినోద, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ అన్నదానికి విరాళం

కొమురవెల్లి(సిద్దిపేట): మల్లికార్జున స్వామి నిత్యా న్నదానానికి హైదరబాద్‌కు చెందిన భక్తులు రంగ స్వామి యాదవ్ మంగళవారం ఈఓ రామాంజనే యులుకు రూ 1,00,116లు అందించారు. ప్రధా నార్చకుడు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

◆ సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

చేర్యాల(సిద్దిపేట): పట్టణంతోపాటు మండల పరి ధిలోని పలు గ్రామాలకు చెందిన వారికి మంజూ రైన సీఎం సహాయనిధి చెక్కులను మాజీ జెడ్పీటీసీ నర్సింగరావు మంగళవార పంపిణీ చేశారు. చిరంజీ వులుకు రూ.58వేలు, తుమ్మజానకి రూ.18వేలు, శ్రావణ్, భువనేశ్‌కు రూ.35వేలు, వేచరేణికి చెందిన నర్సయ్యకు రూ .30వేలు, రాంసాగర్‌కు చెందిన భాస్కర్‌కు రూ.40వేలు, పోతిరెడ్డిపల్లికి చెందిన లక్ష్మయ్యకు రూ.60వేలు, వీరన్నపేటకు చెందిన స్రవంతికి రూ.30 వేల చెక్కులను అందజేశారు. మల్లేశం, శ్రీనివాస్, కుమార్, యాదయ్య, భిక్షపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

◆ పూర్వవిద్యార్థుల ఆర్థిక సాయం

వర్గల్(గజ్వేల్): తల్లి మృతితో అనాథలైన పేదపిల్ల లకు వర్గల్–2003 టెన్త్‌బ్యాచ్ విద్యార్థులు ఆపన్న హస్తం అందించారు. మంగళవారం భాస్కర్‌గౌడ్, యతీష్‌గౌడ్‌లు గజ్వేల్ మండలం బంగ్లావెంకటా పూర్‌లో పిల్లలను కలిసి తమ బ్యాచ్ తరపున నిత్యా వసర సరుకులతోపాటు రూ.6వేలు నగదు అంద జేసి మానవత్వం చాటుకున్నారు.

◆ పేద కుటుంబాలకు 'ఆపన్నహస్తం'

గజ్వేల్‌రూరల్: పేద కుటుంబాలకు ఆపన్నహస్త మిత్రబృందం అండగా నిలిచింది. మండల పరి ధిలోని బంగ్లా వెంకటాపూర్‌లోని పేద కుటుంబా నికి చెందిన నర్సింహులు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిత్రబృందం సభ్యులు మంగళవారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శిం చి రూ.4వేల విలువైన నిత్యావసరాలు, రూ.11వేల నగదును అందించారు. అదే గ్రామంలోని మాస్టి నాగమణి మృతి చెందగా ఆమె ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. వారికి రూ.15వేలు అందిం చారు. బాల్‌చంద్రం, శ్రీనివాస్, స్వామి, సాయి, శైలజ, సత్యనారాయణ, గిరిబాబు, మల్లేశం, అర వింద్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సిద్దిపేటజోన్: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిర క్షణకు దోహదపడాలని ఏడీఎంఎస్ అనే సంస్థ ప్రచార కర్త దాస్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక విపంచి ఆడిటోరియంలో విద్యుత్ వాహ నాల వినియోగం అంశంపై నిర్వహించిన సెమినా ర్‌లో ఆయన మాట్లాడారు. కాలుష్యం వెదజల్లే డీజిల్, పెట్రోల్ వాహనాల వల్ల జీవ వైవిద్యానికి ప్రమాదం ఉందన్నారు.

◆ కార్యక్రమాల్లో పాల్గొనడం సిగ్గుచేటు

మిరుదొడ్డి(దుబ్బాక): నియోజకర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హోదాతో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రొటోకాల్స్‌ను విస్మరించి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం సిగ్గుచేటని అక్బర్‌పేట–భూంపల్లి బీఆ ర్ఎస్ మండల అధ్యక్షుడు రవి, జిల్లా నాయకుడు శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. మంగళవారం వారు మాట్లాడుతూ రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి డిపాజిట్లు దక్కించుకోలేని శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే నైతికహక్కు లేద న్నారు. భిక్షపతి, పరశురాములు, సురేష్‌గౌడ్, శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ హుస్నాబాద్‌కు చేరుకున్న సైకిల్ యాత్ర

హుస్నాబాద్: జనాభా ఆధారంగా బీసీలకు రిజ ర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం కిలాసపు రంలో కుమార్ గాడ్గే, సిద్ధేశ్వర్ చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం హుస్నాబాద్‌కు చేరుకుంది. వారికి స్థానిక బీసీ నాయకులు స్వాగతం పలికారు. రానున్న స్థానిక ఎన్నికలల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.